RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## చివరి విడత లోక్ సభ ఎన్నికలు..



4

హైదరాబాద్ | సంపుటి : 1 | సంచిక : 327 | ఆదివారం | 02 - 06 - 2024 | పేజీలు : 4 | వెల : 5.00

# మార్క్ దిశగా అడుగులు

- ఎలక్షన్ మూడ్ లోకి రావడంతో మార్క్ ను చూపించలేకపోయిన రేవంత్ రెడ్డి
- తెలంగాణ ఆవిర్భవ దశ వార్షికోత్సవాన్ని వైభవంగా జరిపించేందుకు సన్నాహాలు
- కేసీఆర్ మూలాలపై దెబ్బకొట్టే ప్రయత్నాలు
- బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ లో క్యూ కట్టేలా చేస్తూ బీఆర్ఎస్ పార్టీని కుదేలుగా మార్చిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : అసెంబ్లీ ఎన్నికలలో గెలిచి అధికారం చేపట్టి..సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతూ తనదైన మార్పును చూపించిన సీఎం రేవంత్ ఇకపై తన మార్క్ ను చూపించబోతున్నారు. ఒక పక్క జాతీయ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ తెలంగాణ ప్రాంతీయ తత్వాన్ని, అస్తిత్వాన్నికాపాడేది కాంగ్రెస్ పార్టీయే అని బలంగా జనంలో నాటుకుపోయేలా చేయాలని చూస్తున్నారని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. సరిగ్గా వంద రోజుల పాలన అవగానే పార్లమెంట్ ఎన్నికల కోడ్ తో పథకాలన్నీ పెండింగ్ లో ఉండిపోవడం అన్ని పార్టీలు ఎలక్షన్ మూడ్ లోకి రావడంతో ఇప్పటిదాకా రేవంత్ రెడ్డి తన మార్క్ ను చూపించలేకపోయారు. ఇకపై తెలంగాణ ప్రాంతీయతను కూడా మిళితం చేసి తానేమిటో నిరూపించుకోవాలనుకుంటున్నారని రాజకీయ పండితులు అంటున్నారు. ఇందులో భాగంగానే కేసీఆర్ మూలాలపై దెబ్బకొట్టాలని చూస్తున్నారు. ఇప్పటిదాకా తెలంగాణ అంటే కేసీఆర్ అని చెప్పుకుంటూ తెలంగాణ తెచ్చింది తానేనంటూ తెలంగాణ జాతి పితగా, తెలంగాణకు తానే ఓ బ్రాండ్ అంబాసిడర్ గా అనుకుంటున్న కేసీఆర్ ను అటు పార్టీ పరంగా..ఇటు సెంటిమెంట్ పరంగా జనానికి దూరం చేయాలనే యోచనలో రేవంత్ ఉన్నారని రాజకీయ విమర్శకులు అంటున్నారు. జూన్ 2న జరగబోయే తెలంగాణ ఆవిర్భవ దశ వార్షికోత్సవాన్ని వైభవంగా జరిపించేందుకు సన్నాహాలు చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. త్వరలో జరగనున్న మంత్రి వర్గ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకునే దిశగా రేవంత్ అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా ఏపీ, తెలంగాణ విభజన అంశాలు అందుకు సంబంధించిన ఉద్యోగులు, ఆస్తులు, అప్పులు తదితర అంశాలపై నివేదికలివ్వాలని ఇప్పటికే అధికారులను సీఎం ఆదేవించారు. వాటికి

2


## నవతెలంగాణకు పదేళ్లు



హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : ప్రత్యేక తెలంగాణ అనే స్వప్నం సాకారం అయి పదేళ్లు అయింది. మొదటి విడత ఉద్యమంలో విజయవంతం కాకతపోయినప్పటికీ రెండో దశ ఉద్యమంలో మాత్రం తెలంగాణ ప్రజలు విజయం సాధించారు.

2

## నకిలీ వైద్యులపై దాడులు



ప్రభాత సూర్యుడు : సికింద్రాబాద్, సికింద్రాబాద్ లో నకిలీ వైద్యులపై వైద్య మండలి మరొక్క సారి కొరడా జులిపించివది. శుక్రవారం

2

## రుద్రారంలో అక్రమ కట్టడాలు
## కూల్చివేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు



సంగారెడ్డి కలెక్టరేట్ సూపర్డెంట్ గంగాధర్ కు ఫిర్యాదు పత్రాన్ని అందజేస్తున్న రుద్రారం గ్రామ రైతులు, వివిధ పార్టీ నాయకులు

సంగా రెడ్డి - ప్రభాత సూర్యుడు : సంగారెడ్డి జిల్లా రుద్రారం గ్రామ రెవెన్యూ పరిధి సర్వే నం.723/2 లో జాతీయ రహదారిని ఆనుకొని ప్రధాన గొలుసు కట్టు కాలువను కబ్జా చేస్తూ నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను వెంటనే కూల్చి వేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల నాయకులు, రుద్రారం గ్రామ రైతులు శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కార్యాలయ సూపరిండెంట్ గంగాధర్ కు ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. పటాన్ చెరువు మండలం రుద్రారం గ్రామంలోని జాతీయ రహదారిని అనుకొని ఉన్న గొలుసు కట్ట వాగును కబ్జా చేసి, ఇరిగేషన్ శాఖ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండ భారీ నిర్మాణం చేస్తున్న అక్రమ కట్టడాల పై ప్రభాత సూర్యుడు దినపత్రిక వరస కథనాలకు ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు స్పందించి రుద్రారం రైతులకు మద్దతులో భాగంగా శనివారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించాలని జిల్లా కలెక్టరేట్ కు చేరుకోగా ఎన్నికల కోడ్ ఉన్నందున అట్టి వినతి పత్రాన్ని జిల్లా సూపరిండెంట్ గంగాధర్ కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కే.రాజయ్య మాట్లాడుతూ.. గొలుసు కట్టు కాలువపై అక్రమ కట్టడాలు

3

## హైదరాబాద్ కేంద్రంగా
# నకిలీ మందుల ముఠా




హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : ప్రాణాలను కాపాడే ఆ మందులను కూడా కొన్ని ముఠాలు నకిలీ చేస్తున్నాయి. ఇలా పలు క్యాన్సర్ మందులకు నకిలీలు తయారుచేసి, మార్కెట్లో సరఫరా చేస్తున్న ఘరానా ముఠా గుట్టును తెలంగాణ రాష్ట్ర డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్(డీసీఏ) అధికారులు రట్టు చేశారు. రెండు నెలలుగా డీసీఏ అధికారులు చేపడుతున్న తనిఖీల్లో జ్వరం, దగ్గు, నొప్పులు, రక్తపోటు, మధుమేహం, చివరికి ప్రాణాంతక క్యాన్సర్‌కు కూడా కేటుగాళ్లు నకిలీ మందులు తయారుచేయటం తెలుసుకుని అధికారులు అవాక్కయ్యారు. ఇవిగాక కాలం చెల్లిన మందులు, వాటిని విక్రయించే అనుమతిలేని మెడికల్ షాపుదారుల దురాశ కూడా రోగుల జేబులను, ఒంటినీ గుల్లచేస్తోంది. ఈ కల్తీ మందుల మాఫియా మీద తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపే క్రమంలో రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలి(డీసీఏ) చేస్తున్న దాడులు, తనిఖీల్లో బిత్తరపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కల్తీ మందుల్లో కొన్ని ఇక్కడే తయారవుతుండగా, మరికొన్ని ఉత్తరాది నుంచి దిగుమతి అవుతున్నాయి. హైదరాబాద్‌లో పట్టుబడిన మందుల్లో

2

# హైదరాబాద్ కేంద్రంగా నకిలీ మందుల ముఠా



మొదటిపేజీ తరువాయి

మెజారిటీ హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని కాశీపుర్‌లో తయారైనవవిగా అధికారులు గుర్తించారు. అక్కడ నుంచి కొరియర్ కంపెనీల ద్వారా మందులను తెప్పించి ఇక్కడ విక్రయిస్తున్నారు. వాటిలో యాంటీబయాటిక్స్, రక్తపోటు, కొలెస్ట్రాల్ తగ్గించేవి ఉన్నాయి. ప్రముఖ తయారీ సంస్థలైన సన్‌ఫార్మా, గ్లెన్‌మార్క్ ఫార్మా, అరిస్టో ఫార్మా వంటి సంస్థల మాత్రలు, మందులకు డూప్లికేట్ మందులను తయారుచేసి, చక్కని లేబుల్‌తో వీటిని విక్రయిస్తున్నారు.రాష్ట్రంలో లైసెన్సు లేకుండానే అనేక మెడికల్ షాపులు నడుస్తున్నట్లు తనిఖీల్లో బయటపడుతోంది. రాజధాని నుంచి గ్రామాల వరకు ఇదే పరిస్థితి. మరోవైపు వివిధ నర్సింగ్‌హోంలు కూడా ఎలాంటి లైసెన్స్ లేకుండానే మెడికల్ షాపులు నిర్వహిస్తున్నాయి. గ్రామాల్లో ఆర్‌ఎంపీలు ఇళ్లలోనే మందుల దుకాణాలు నడుపుతున్నారు. ఈ నకిలీ మందుల మాఫియాలు మందుల షాపులకు పెద్ద మొత్తంలో కమిషన్ ఎరవేసి, ఈ మందులను అమ్మి సొమ్ముచేసుకుంటున్నట్లు విచారణలో అధికారుల దృష్టికి వచ్చింది. నకిలీ మందుల కంపెనీలు, మందుల షాపులు, ఏజెంట్లు.. ఇలా వీరంతా ఒక్కటై జనం ఒళ్లు గుల్లచేస్తున్నారు.

అసలు మందుల కంటే కల్తీ మందుల ధర మూడో వంతు ఎక్కువగా ఉన్నట్లు కూడా అధికారులు తనిఖీల సందర్భంగా గుర్తించారు. ఈ ముఠాలు మందులపై 40 శాతం అధిక ధరలు ముద్రించి వాటిపై భారీ కమిషన్‌ను మందుల షాపుకు ముట్టజెబుతున్నట్లు సమాచారం. ఈ అధిక ధరల అంశంపై తాజాగా అధికారులు 50కి పైగా కేసులు నమోదయ్యాయి. రూ.113.60 విలువైన వాస్ఫిన్-ఓ 5 ఎంజీ ఆయింట్‌మెంట్‌ను హైదరాబాద్‌లోని బీరంగూడ, మల్కాజిగిరిలో రూ.140కి అమ్మటం, ఇట్రాకాప్-200 పది మాత్రలకు రూ.247.70 తీసుకోవాల్సి ఉండగా రూ.285కి అమ్మటాన్ని కూడా అధికారులు గుర్తించారు.చిన్నా చితకా రోగాల మందుల్లో పెద్దగా లాభాలు రావనుకున్నారో ఏమోగానీ, కేటుగాళ్లు ఏకంగా కేన్సర్ మందులకూ నకిలీలు చేయటం మొదలుపెట్టారు. అల్లోపతి మందులతో బాటు ఆయుర్వేద మందులనూ కుటీర పరిశ్రమలో వస్తువులు చేసినట్లుగా చేయటాన్ని చూసి తనిఖీ అధికారులు నోరెళ్లబెడుతున్నారు. వీరిలో కొందరు ఫుడ్‌లైసెన్స్ అనుమతి తీసుకుని మందులు తయారుచేయటం గమనార్హం. ఇవిగాక, అక్రమంగా బ్లడ్‌బ్యాంకుల నిర్వహణ, అనుమతి లేకుండానే దాతల నుంచి ప్లాస్మాను సేకరించడం, బిల్లుల్లేకుండానే మందులు అమ్మటం, భారీగా మందులు నిల్వచేయటం వంటి అక్రమాలు అధికారుల తనిఖీల్లో బయటపడుతున్నాయి.

# నకిలీ వైద్యులపై దాడులు

మొదటిపేజీ తరువాయి రాత్రి వైద్య మండలి సభ్యురాలు డా. ప్రతిభ లక్ష్మి ఆద్వర్యంలో ఆకస్మిక తనిఖీలు జరిపారు. అడ్డగుట్ట, తుకారాంగేట్, వెస్ట్ మారేడ్ పల్లిలో ఆకస్మిక తనిఖీలు. 10మంది నకిలీ వైద్యుల గుర్తించారు. ఒక్కో నకిలీ వైద్యుడు 20, 25, 30 ఏళ్లుగా వైద్యం అందిస్తున్న వైనం బయటపడింది. జిల్లా వైద్యాధికారికి నివేదిక పంపుతాం., త్వరలోనే చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు.

# పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ డిఈఈగా ఎల్ శివానందం



అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు : రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపా లిటీగా డిఈఈగా ఎల్ శివానందం నియమితుల య్యారు. ఈ మేరకు ఆయన శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఉన్నతాధికారుల, ప్రజా ప్రతినిధుల సమన్వ యంతో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడుతా నని ఈ సందర్భంగా శివానందం అన్నారు.

# మార్క్ దిశగా అడుగులు

పరిష్కార మార్గాలను కూడా సూచించాలని ఆదేశించారు. సున్నితమైన ఉద్యోగుల బదిలీ అంశం కూడా సయోధ్యతో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జఠిలమైన కృష్ణా జలాల అంశాలపైనా చర్చించనున్నారు. ఇక జూన్ 2 తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం తర్వాత ఇప్పటిదాకా ఉమ్మడి రాష్ట్రంలో ఏపీ ఆధీనంలో ఉన్న లేక్ వ్యూ గెస్ట్ హౌస్ వంటి భవనాలను స్వాధీనం చేసుకోవాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలోనూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆవిర్భవ వేడుకలు జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మంత్రి వర్గ భేటీలో ఈ అంశాల ప్రస్తావన కూడా ఉంటుందని భావిస్తున్నారు. పదేళ్లుగా కొనసాగుతున్న తెలంగాణ చిహ్నాలన్నీ మార్చాలని నిర్ణయించింది. గతంలో హైదరాబాద్‌లో సమావేశమైన మంత్రివర్గం ఈ మేరకు కీలక నిర్ణయాలు సైతం తీసుకుని అందరినీ ఆశ్చర్యపరించింది. వాటిలో ప్రభుత్వ అధికార రాజముద్ర, వాహనాల నంబర్ ప్లేట్లపై పేరు మార్పు, తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులు వంటివి చేయాలని మంత్రివర్గం సంచలన ర్ణయాలు తీసుకుంది. ఇక ఇన్నాళ్లు వాహనాల నంబర్ ప్లేట్లపై కొనసాగుతున్న టీఎస్ పేరును కాస్త టీజీగా మార్చాలని కూడా నిర్ణయించింది. ఇప్పుడు కొత్తగా కొనుగోలు చేసే వాహనాల నంబర్ ప్లేట్లన్నీ టీజీ పేరుతో కొనసాగుతున్నాయి. అలాగే రాష్ట్ర గేయంపై ఉన్న గందరగోళానికి గత మంత్రివర్గ సమావేశంలోనే స్పష్టత వచ్చింది. రాష్ట్ర అధికార గేయంగా 'జయ జయహే తెలంగాణ'ను ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.గత బీఆర్‌ఎస్ పాలనలో తీసుకున్న చిహ్నాలు, తెలంగాణ తల్లి విగ్రహం, రాజముద్ర వంటివి మారుస్తున్నట్లు సీఎం స్పష్టంచేశారు. అవన్నీ గత ప్రభుత్వం దొరలతనానికి నిదర్శంగా అవి ఉన్నాయని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. ఇకపై ఆ చిహ్నాలన్నీ తెలంగాణ ఆత్మ ప్రతిబింబించేలా ఉండాలని అనుకుంటున్నారు సీఎం రేవంత్. రాష్ట్రంలో గత ఆనవాళ్లన్నింటినీ సమూలంగా మార్చేస్తానని, ఏ ఒక్క ఆనవాలు లేకుండా చేసే జిమ్మేదారీ తనదని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు అప్పట్లో. 'గతంలో జరిగినట్టు ఇప్పుడు జరగదు. గత ఆనవాళ్లన్నింటినీ సమూలంగా మార్చేసే బాధ్యత మాది. ఏం చింతించకండి.. ఇకపై బీఆర్‌ఎస్ ఒక్క ఆనవాలు కూడా కనిపించదు. మీ ఏ ఒక్క ఆనవాలు లేకుండా చేసే జిమ్మేదారీ నాది' అని అన్నారు. దీనితో రేవంత్ స్ట్రాటజీ ఏమిటో అర్థమవుతోంది. కేసీఆర్, బీఆర్‌ఎస్ మూలాలను సమూలంగా పాతర వేసేలా రేవంత్ అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ విషయంలో చొరవచూపి వచ్చేలా చేస్తే తెలంగాణ రాష్ట్రం తనవలనే వచ్చిందని చెప్పుకుంటూ సెంటిమెంట్ ఓట్లతో పదేళ్లు పాలించిన కేసీఆర్ ఆటలు ఇకపై సాగనివ్వకూడదని అనుకుంటున్నారు రేవంత్ అని రాజకీయ పండితులు భావిస్తున్నారు. ఇప్పటికే బీఆర్‌ఎస్ నేతలు కాంగ్రెస్ లో క్యూ కట్టేలా చేస్తూ బీఆర్‌ఎస్ పార్టీని కుదేలుగా మార్చిన రేవంత్ రెడ్డి ఇకపై తెలంగాణ సెంటిమెంట్ నుంచి కేసీఆర్ ను దూరం చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోందని రాజకీయ విమర్శకులు అంటున్నారు.



మొదటిపేజీ తరువాయి

# నవతెలంగాణకు పదేళ్లు

స్వరాష్ట్రాన్ని సాధించుకున్నారు. నీళ్ల, నిధులు, నియామకాల లక్ష్యంతో పోరాడిన అనేక మంది యువత ప్రాణ త్యాగాలకూ వెనుకడుగు వేయలేదు. సబ్బండ వర్గాలన్నీ ఏకతాటిపైకి వచ్చి స్వయం పాలన తెచ్చుకున్నాయి. జూన్ రెండో తేదీకి స్వయం పాలన ప్రారంభమై పదేళ్లు అవుతుంది. మరి అనుకున్న విధంగా తెలంగాణ అభివృద్ధి చెందిందా ?. ప్రజల ఆకాంక్షలు నెరవేరేదిశగా తెలంగాణ సాగుతోందా ?రాజకీయ పరిణామాలు ఇతర విషయాలు పక్కన పెడితే ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు.. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణకు ఎంతో మార్పు వచ్చింది. ప్రజలకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాల కల్పనలో ముందడుగు వేశారు. ప్రజలకు విద్య, వైద్య, ఉపాధి సౌకర్యాలు కల్పించడంలో గణనీయమైన ప్రగతి కనిపిస్తోంది. హైదరాబాద్ నగరం ఊహించనంతగా విస్తరిస్తోంది. తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం రికార్డుల స్థాయిలో పెరుగుతోంది. ప్రజలకు అవసరమైన నీరు, విద్య వంటి కనీస అవసరాల విషయంలో ప్రజలు ఊహించని రీతిలో అభివృద్ధి సాధించింది. తెలంగాణకు పెద్ద ఎత్తున వలస వస్తున్నప్రజల కారణంగా పెరుగుతున్న జనాభా వాల్ల వారి అవసరాలు తీర్చడం ప్రభుత్వాలకు ఎప్పటికప్పుడు సవాల్ గా మారుతున్నప్పటికీ.. వాటిని అందుకోవడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.గత పదేళ్లలో హైదరాబాద్ ఎవరూ ఊహించలేని విధంగా ఎదిగింది. పదేళ్ల కిందట ఔటర్ రింగ్ రోడ్ లోపలే హౌసింగ్ ప్రాజెక్టులు ఉండేవి. కానీ ఇప్పుడు ఔటర్ దాడి ఇరవై కిలోమీటర్ల వరకూ నగరం విస్తరిస్తోంది. అందుకే రీజనల్ రింగ్ రోడ్ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. అది కూడా రూపాంతరం చెందితే.. నిర్మాణం పూర్తయితే.. హైదరాబాద్ నగరం చెన్నై, బెంగళూరు వంటి నగరాలను మించి అతి పెద్ద నగరంగా ఆవిర్భవిస్తుంది. రాజకీయ పార్టీలు .. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసుకున్నా.. సొంత రాష్ట్ర రాజధానిపై మాత్రం ఎప్పుడూ చిన్న చూపు చూపడం లేదు. హైదరాబాద్ కు ఏది అవసరమో అ ప్రాజెక్టులు చేపట్టేందుకు కొత్త ప్రభుత్వం కూడా ఆసక్తిగా ఉంది. మసీని సుందరీకరణ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారు. అలాగే నలు వైపులా మెట్రోల నిర్మాణానికి సన్నాహాలు పూర్తయ్యాయి. గత పదేళ్లలో బీఆర్‌ఎస్ హయాంలో నగరంలో ఏ మూలు చూసినా ఫ్లైఓవర్లు.. అండర్ వేలు నిర్మంచారు. ట్రాఫిక్ సమస్యలను తీర్చడానికి ప్రయత్నించారు. అయితే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించడం ఓ సవాల్ గా మానే మారింది. అయితే అన్ని సమస్యలు ఒకే సారి పరిష్కారం కాలేవు.. ఒకదాని తర్వాత మరొకటి




మొదటిపేజీ తరువాయి

సమస్యలు పుట్టుకొస్తూనే ఉంటాయి. ఇలాంటి కోణంలో ఆలోచించినప్పుడు.. ఇతర నగరాలతో పోల్చి చూసినప్పుడు గత పదేళ్లలో తెలంగాణ అనూహ్యమైన అభివృద్ధిని సాధించిందని అనుకోవాలి. ప్రత్యేక రాష్ట్రంలో హైదరాబాద్ భాండాగారంగా మార్చుకోవడంలో సక్సెస్ అయ్యారని అనుకోవచ్చురాష్ట్ర విభజన సమయంలో అందరూ ఎక్కువగా ఆందోళన చెందిన అంశం విద్యుత్. తెలంగాణలో స్థాపిత విద్యుత్ సామర్థ్యం తక్కువ. అందుకే ఏపీ నుంచి ఎక్కువ కరెంట్ తెలంగాణకు వచ్చేలా విబజన చట్టంలో పెట్టారు. అయితే చాలా వేగంగా తెలంగాణ ప్రభుత్వం వేగంగా స్వయం సమృద్ధి సాధించింది. ఎక్కడా ప్రజలకు ఇబ్బంది రాకుండా చూసుకుంది. విద్యుత్ ఉత్పాదక పెంచిందా.. కొనుగోలు చేసిందా అన్న విషయాలను పక్కనపెడితే ప్రజలకు సమస్యలు రాకుండా చూసుకుంది. అలాగే ప్రజలకు తాగు, సాగునీరు విషయంలోనూ ఉమ్మడి రాష్ట్రంలోని సమస్యలను అధిగమించగలిగారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా కుళాయి సౌకర్యం కల్పించారు. వాతావరణం అనుకూలించడం.. కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల ద్వారా సాగునీటి విషయంలోనూ తెలంగాణ పురోగతి సాధించిందని అనుకోవచ్చు. తెలంగాణ ఉద్యమంలో కీలక అంశం నీరు. అందుకే తెలంగాణ ఏర్పడగానే కేసీఆర్ రీ ఇంజినీరింగ్ చేశారు. ప్రాజెక్టులు రీ డిజైనింగ్ చేశారు. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల స్వరూపాన్ని మార్చి మరింత విశాలమైన ప్రయోజనాలు అందేలా తీర్చిదిద్దారు. కాళేశ్వరం ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేశారు. కానీ పాలమూరు - రరంగారెడ్డి విషయంలో పెద్దగా ముందడుగు వేయలేకపోయారు. కానీ కాళేశ్వరం ప్రాజెక్టు ఎన్నికలకు వెళ్లే ముందు కుంగిపోవడం సమస్యగా మారింది. ఆ ప్రాజెక్టు పునర్వియోగానికి అనేక ప్రయత్నాలు చేయాల్సి ఉందన్న అంచనాలు వేస్తున్నాయి.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# రుద్రారంలో అక్రమ కట్టడాలు

# కూల్చివేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు


మొదటిపేజీ తరువాయి

సంగారెడ్డి జిల్లా ఇరిగేషన్ అధికారి మధుసూదన్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేస్తున్న రైతులు

జరుగుతున్నాయని ప్రభాత సూర్యుడు దినపత్రికలో వచ్చిన కథనాలను చూసి రైతులకు అన్యాయం జరుగుతుందని భావనతో వెంటనే సిపిఎం పార్టీ స్పందించి అట్టి రైతులకు న్యాయం చేయాలని సిపిఎం పార్టీ నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. దశల వారీగా కార్యాచరణలను రూపొందించుకున్నామని అన్నారు. ఇరిగేషన్ శాఖలో అవినీతి పెరిగిపోయిందని ఎక్కడ చూసినా నాళాలు, చెరువులు, కుంటలు, కబ్జాలకు గురవుతున్నాయని అన్నారు. గతంలోనే రిలయన్స్ గ్యాస్ పైప్ లైన్ ఎనిమిది ఫీట్ల లోతుతో పైప్ లైన్ వేయడం జరిగిందని అన్నారు. మళ్లీ ఇప్పుడు గ్యాస్ పైప్ లైన్ కు అతి దగ్గరలో భూగర్భ సొరంగం తో భారీ పైపులైన్లు వేస్తే ప్రమాదకరమైన రిలయన్స్ గ్యాస్ పైప్ లైన్ లీకై అగ్ని ప్రమాదాలు ఏర్పడే పరిస్థితులు ఉన్నాయని అన్నారు. నాలా కబ్జా పై అక్రమ కట్టడాలను తొలగించి నాలాను వరద నీరు పోయే విధంగా చేయడమే సరియైన పరిష్కారమని అన్నారు. ఇప్పటికైనా అటు రెవెన్యూ శాఖ ఇటు ఇరిగేషన్ శాఖ జిల్లా యంత్రాంగం నాలా కబ్జా పై దృష్టి పెట్టి అక్రమ కట్టడాల ను తొలగించి వర్షపు వరద నీరును రుద్రారం చిన్న చెరువు నుండి లకడారం పెద్ద చెరువులోకి సాఫీగా వెళ్లేటట్టు ముమ్మర ప్రయత్నాలు చేయాలని అన్నారు. అనంతరం పటాన్ చెరువు బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు బోడ పట్ల నర్సింగ్ రావు మాట్లాడుతూ.. ఇక ముందు ఎవరైనా నాలాలను, చెరువులను కబ్జా చేయాలంటే భయపడాలని, అధికారులు దీనిపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో బీఎస్పీ పార్టీ తరపున, రుద్రారం గ్రామ పెద్దల సహకారంతో పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామనిమా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రుద్రారం పెద్ద రైతు యాదయ్య, రైతులు విష్ణువర్ధన్ రెడ్డి, సత్తయ్య, యాదగిరి, నరసింహారెడ్డి, వెంకటేశం, మధు, ప్రొద్దుమారెడ్డి, సిపిఎం పటాన్చెరు మండల అధ్యక్షుడు నర్సింగ్ రావు,బి ఎస్ పి జిల్లా ఇన్చార్జ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత సూర్యుడు దినపత్రికకు అభినందనల వెల్లువ

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం రాజయ్య, బీఎస్పీ నాయకులు బోడపట్ల నర్సింగరావు, రుద్రారం గ్రామ పెద్దలు ప్రభాత సూర్యుడు దినపత్రికను ప్రత్యేకంగా అభినందించారు. రుద్రారం నాలా కబ్జా పై ప్రభాత సూర్యుడు పత్రిక తీసుకున్న నిర్ణయం చాలా హర్షించదగ్గ నిర్ణయమని అన్నారు. ఇంత పెద్ద అక్రమాన్ని ప్రభాత సూర్యుడు పత్రిక ధైర్యంగా ముందుకు వచ్చి వెలుగులోకి తెచ్చిందని, ఈ సమస్యను ఒక ప్రజా సమస్యగా తమ తమ కథనాలతో పాఠకులను, ప్రజాసంఘాల నాయకులను, రాజకీయ పార్టీల నాయకులను ఆలోచింప చేసిందని పేర్కొన్నారు. ప్రభాత సూర్యుడు పత్రిక వరస కథనాలతో జిల్లా అధికార యంత్రాంగంలో కదలిక వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా పత్రికా యాజమాన్యాన్ని అభినందించక తప్పదని అన్నారు.

# రాష్ట్రంలోకి సీబీఐ అనుమతిని నిషేధిస్తూ

# గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేయాలి

– ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ కోరాలి – ముఖ్యమంత్రికి ఎంపీ బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : రాష్ట్రంలోకి సీబీఐ అనుమతిని నిషేధిస్తూ గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేయాలని, ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ కోరాలని, ముఖ్యమంత్రి రేవంత్ కి ఎంపీ బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేసారు.ఈ మేరకు శనివారం లేఖ రాసారు.దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై రాష్ట్ర దర్యాప్తు సంస్థలు చేపడుతున్న విచారణలో సమగ్రత, చిత్తశుద్ధి లోపించినట్లు కన్పిస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో తెలంగాణ ప్రతిష్ట మసకబారింది. అధికార పార్టీ సహా ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల ప్రత్యేక హక్కులను మంట కలిపారు. రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన ప్రాథమిక హక్కులను కూడా కాలరాశారు. భార్యాభర్తలు, కుటుంబ సభ్యులు ఫోన్ లో మాట్లాడుకునే అంశాలను కూడా ఫోన్ ట్యాపింగ్ ద్వారా వినడం ద్వారా వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడ్డారు. విపక్షాల అణచివేత కోసం ఫోన్ ట్యాపింగ్ ద్వారా సైబర్ దాడికి తెగబడటం సహించరాని విషయం. ప్రతిపక్షాలను దెబ్బతీయడానికి ఉద్దేశపూర్వకంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వాధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు, ఆయన కుమారుడు కేటీఆర్ గారు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపించారని విచారణలో వెలుగు చూసినా ఇంతవరకు వారికి కనీసం నోటీసులు ఇవ్వకపోవడాన్ని చూస్తుంటే రాష్ట్ర దర్యాప్తు సంస్థల పనితీరు పలు అనుమానాలకు తావిస్తోందన్నారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై మీడియాకు లీకులివ్వడమే తప్ప అధికారికంగా ఏం జరుగుతుందో ఇప్పటి వరకు వెల్లడించకపోవడం చూస్తుంటే రాష్ట్ర దర్యాప్తు సంస్థల విచారణపై నెలకొన్న అనుమానాలకు మరింత బలం చేకూరుతోంది. మాకు అందుతున్న సమాచారం ప్రకారం... రాజకీయ ప్రయోజనాల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలతోపాటు ఫోన్ ట్యాపింగ్



వ్యవహారంపైనా పూర్తిస్థాయిలో విచారణ జరపకుండా ఢిల్లీ స్థాయిలో ఒత్తిళ్లు వస్తున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో పెద్ద ఎత్తున డబ్బులు కూడా మారినట్లు తెలిసింది.రాష్ట్ర ఇంటెలిజెన్స్ సంస్థ(ఎస్ఐబీ) అధికారులు విదేశాల నుండి ఫోన్ ట్యాపింగ్ కోసం నిబంధనలకు విరుద్ధంగా ప్రత్యేకంగా పరికరాలు తెప్పించినట్లు వార్తలు వెలువడ్డాయి. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయాక వాస్తవాలు వెలుగు చూడకుండా ఉండేందుకు ఫోన్ ట్యాపింగ్ పరికరాలను ధ్వంసం చేయడంతోపాటు దేశ భద్రతకు, ఉగ్రవాదులకు సంబంధించిన కీలకమైన డేటాను కూడా ధ్వంసం చేశారని స్వయంగా మీరే మీడియా సాక్షిగా వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు అమెరికాలో తలదాచుకున్నట్లు తెలిసింది. వ్యాపార సంస్థలు, పారిశ్రామికవేత్తలు ప్రతిపక్షాలకు విరాళాలు ఇవ్వకుండా బెదిరించి బీఆర్ఎస్ కు మాత్రమే బలవంతంగా విరాళాలిచ్చేందుకు గత ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు వార్తలొస్తున్నాయి. అందుకోసం కొందరు వ్యాపారవేత్తలను, బిల్డర్లపై అక్రమ కేసులు పెట్టినట్లు కూడా తెలిసింది.

దీనికి బాధ్యులైన కేసీఆర్ గారికి, కేటీఆర్ గారికి నోటీసులిచ్చి విచారణ జరిపితే రాష్ట్ర ప్రభుత్వ విశ్వసనీయత పెరిగేది. కానీ రాజకీయ ప్రయోజనాల కోసం కేసీఆర్ కుటుంబాన్ని కాపాడే యత్నాలు చేస్తోందనే చర్చ ప్రజల్లో జరుగుతున్నందునే ప్రభుత్వ విశ్వసనీయత దెబ్బతిన్నది. ఈ నేపథ్యంలోనే సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు జోక్యం అనివార్యంగా కన్పిస్తోంది.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్రత, రాజ్యాంగ, ప్రజాస్వామ్య ఉల్లంఘన వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ కోరాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్ర విశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మీరే స్వయంగా సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. అదే సమయంలో రాష్ట్రంలోకి సీబీఐ రాకుండా గత ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని కోరారు. అట్లాగే ఫోన్ ట్యాపింగ్ ద్వారా ప్రతిపక్షాలపై సైబర్ దాడికి కారకుడైన మాజీ సీఎం కేసీఆర్ గారికి, ఆయన కుమారుడు కేటీఆర్ గారికి నోటీసులిచ్చి విచారణ జరపాలని కోరారు.

## చివరి విడత లోక్ సభ ఎన్నికలు..

## 8 రాష్ట్రాల్లో 57 లోక్ సభ స్థానాలతో పోలింగ్



న్యూ ఢిల్లీ, ప్రభాత సూర్యుడు : చివరి విడత లోక్ సభ ఎన్నికల పోలింగ్ శనివారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైంది. ఏడో విడతలో 10.06 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. చివరి విడతలో ఎనిమిది రాష్ట్రాల్లో 57 లోక్ సభ స్థానాలతో ఒడిశా రాష్ట్రంలో 42 అసెంబ్లీ స్థానాలకు కూడా పోలింగ్ జరుగుతోంది. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్ర ఆరు గంటల వరకు పోలింగ్ జరుగుతోంది. ఉత్తర ప్రదేశ్ 13, పంజాబ్ 13, పశ్చిమ బెంగాల్ 9, బిహార్ 8, ఒడిశా6, హిమాచల్ ప్రదేశ్ 4, ఝార్ఖండ్3 , ఛండీగఢ్‌లో ఒక స్థానానికి పోలింగ్ జరుగుతోంది. తుది విడత ఎన్నికల బరిలో 904 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.ఏడో విడతలో పంజాబ్‌లో అత్యధికంగా 328 మంది అభ్యర్థులు బరిలో ఉండగా యుపి 144, బిహార్ 134, ఒడిశా బరిలో 66 మంది అభ్యర్థులు ఉన్నారు. వారణాసి నుంచి ప్రధాని నరేంద్ర మోడీ బరిలో ఉన్నారు. వారణాసిలో పిఎం మోడీపై కాంగ్రెస్ అభ్యర్థి అజయ్ రాయ్ పోటీ చేస్తున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుంచి బాలీవుడ్ నటి కంగనా రనౌత్ బరిలో ఉన్నారు. మండి నుంచి కాంగ్రెస్ తరపున విక్రమాదిత్య సింగ్ బరిలో ఉన్నారు. హమీర్ పూర్ నుంచి కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ బరిలో ఉన్నారు. జూన్ 4న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ఫలితాలు వెలువడుతాయి. జూన్ 2న అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి. జూన్ 4న ఆంధ్రప్రదేశ్, ఒడిశా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి.

# ఘోర రోడ్డు ప్రమాదం




గద్వాల, ప్రభాత సూర్యుడు : గద్వాల జిల్లాలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదంచోటుచేసుకుంది. ఎర్రవల్లి చౌరస్తా వద్ద లారీ–కారు ఎదురెదురుగా ఢీకొనడంతో నలుగురు మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో ముగ్గురు తీవ్రంగా గాయపడడంతో గద్వాల జిల్లా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఆళ్లగడ్డ నుంచి హైదరాబాద్‌కు వెళుండగా ఈ ప్రమాదం జరిగినట్టు సమాచారం. రోడ్డు పై ఉన్న వాహనాలను క్రేన్ సహాయంతో పక్కకు తొలగించారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# తాగునీరు అందక అవస్థలు

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా తాగునీటి సమస్య ... పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు.

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని శ్రీరామ్నగర్, ఎర్రగడ్డ, నటరాజు నగర్, నేతాజీ నగర్ ప్రాంతాలలో తాగునీరు లేక పేద ప్రజల గొంతు ఎండుతోంది. సుమారు 40 రోజుల నుండి సమస్య ఎదురవుతున్నప్పటికీ వాటర్ వర్క్స్ అధికారులు మాత్రం తమ గూదును వినిపించుకోవడంలేదని ఎర్రగడ్డ లో ఉన్న వాటర్ వర్క్స్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ముట్టడించారు. పేద ప్రజల గొంతు ఎండిపోతుంటే... నీళ్లు ఎక్కువ దొరకు విక్రయించుకుంటారా అని అధికారులను నిలదీశారు. ఇదిలా ఉండగా పాలు ప్రాంతాలలో 24 గంటలు తాగునీరు వృధా అయ్యే కంటే తమక నీళ్ళు మళ్లిస్తే ఎంతో ఉపయోగకరమని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు తమ సమస్యను అర్థం చేసుకొని పరిష్కరించకపోతే నిరసన కార్యక్రమానికి దిగటం తప్పదని హెచ్చరించారు. అయితే వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రీనివాసును స్థానిక ప్రజలు తమకు రెండు గంటల పాటు నీళ్ల ఇవ్వాలని కోరగా అది తన చేతిలో లేదని వాటర్ వర్క్స్ డీజిఎం అనుమతిస్తే తప్ప తాను తాగునీరు ఇవ్వలేనని ఖరాఖండగా చెప్పారు

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



ఎడిటోరియల్ EDITORIAL

## పెరుగుతున్న ఆహార ద్రవ్యోల్బణం

ప్రభాత సూర్యుడు : దేశంలో పార్లమెంటు ఎన్నికలు తుది దశకు చేరుకున్నాయి. జూన్ 4 సాయంత్రానికి 18వ సార్వత్రిక ఎన్నికల ఫలితాలూ వెల్లడి కానున్నాయి. ఈ క్రమంలో ఈ ఎన్నికల్లో పార్లమెంటులో మళ్లీ అధిక సంఖ్యలో స్థానాలను గెలుచుకొని వరుసగా మూడోసారి అధికారంలోకి వస్తామని కమలనాథులు చెప్పుకొస్తున్నారు. సుమారు రెండు నెలల పాటు సాగిన ఈ ఎన్నికల ప్రచారంలో గత పదేళ్లుగా దేశాన్ని పాలించిన ప్రధాని, ఆయన మంత్రివర్గ సహచరులు, సదరు పార్టీ నేతలంతా భావోద్వేగాలకు సంబంధించిన అంశాలనే ప్రచారం చేశారు తప్ప, దేశంలో నానాటికీ పెరిగిపోతున్న ఆహార ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల, ఆహార లభ్యత వంటి కీలక అంశాలను ఎక్కడా చర్చించేందుకు సాహసించలేకపోయారు.టోకు ధర సూచిక (హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్) ప్రకారం.. ఆహార పదార్థాల ధరలు 2024 మార్చిలో 6.88 శాతం ఉండగా ఏప్రిల్‌కి వచ్చేసరికి అది 8.7 శాతానికి పెరిగింది. నిరుడు ఇదే కాలంతో పోల్చితే 18 బేసిస్ పాయింట్లు, నెలవారీ రేటు ప్రాతిపదికన గత నెలతో పోలిస్తే 0.74 శాతం పెరుగుదల నమోదైంది. 2024 జనవరి నుంచి ఈ స్థాయిలో ఆహార ద్రవ్యోల్బణం నమోదు కావడం ఇదే మొదటి సారి. ఏప్రిల్ నెలలో దేశమంతా నెలకొన్న విపరీతమైన ఉష్ణోగ్రతలు, వడగాడ్పుల ప్రభావం, మే నెలలోనూ ఇదే వాతావరణం నెలకొనటంతో గోధుమలు, కూరగాయలు, పండ్లు, పాలు, పౌల్ట్రీ ఉత్పత్తుల ధరలు పెరుగుతూ పోతున్నాయి. ఋ?తుపవనాలు సకాలంలో వచ్చి, తగినంత వర్షపాతం నమోదైతే తప్ప.. ఆహార ద్రవ్యోల్బణం తగ్గే సూచనలు కనిపించటం లేదు. ఎన్డీయే సర్కారు 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆహార వస్తువుల ధరలు పైపైకే చూస్తున్నాయి. 2023 నవంబర్‌లో తొలిసారి ఆహార ద్రవ్యోల్బణం 8శాతం దాటింది. అప్పటి నుండి ఇంకా పైపైకే దూసుకుపోయింది తప్ప ఏ దశలోనూ కిందికి దిగలేదు.నానాటికీ పెరుగుతున్న ఆహార ద్రవ్యోల్బణం ప్రభావం నగర, పట్టణ ప్రాంతాల ప్రజల కంటే గ్రామీణ ప్రాంతాల ప్రజల వారి మీద ఎక్కువగా ఉంటోంది. ఏప్రిల్ నెలలో దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో వినియోగదారుల ద్రవ్యోల్బణం 5.43 శాతంగా ఉండగా, పట్టణ ప్రాంతాల్లో 4.11 శాతంగా నమోదైంది. నిరుటితో పోల్చితే గ్రామీణ ప్రాంతాల్లో ఆహారధాన్యాల ధరలు 8.75 శాతం పెరగగా, పట్టణ ప్రాంతాల్లో 8.56 శాతం మేర పెరిగాయి. ఈ పదేళ్ల మోదీ ప్రభుత్వ పాలనలో ఏటికేడు గ్రామీణ ప్రాంతాల మీద ఆర్థికపరమైన ఒత్తిడి కొనసాగుతూనే వస్తోంది. 2024 మార్చితో పోల్చితే ఏప్రిల్ నాటికి తృణధాన్యాల ధరలు 8.63 శాతం, పండ్లు 5.22 శాతం, నూనెలు 9.43 శాతం, మాంసం-చేపల ధరలు 8.17 శాతం మేర పెరిగాయి. కూరగాయలు, వంటనూనెల ధరలు వరుసగా రెండు నెలల్లోనూ (మార్చి, ఏప్రిల్) 27.8, 16.8 శాతం మేర పెరగడంతో ఆదాయాలు స్వల్పంగా పెరిగినా సామాన్యుడి జేబుకి చిల్లుపడుతూనే ఉంది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ కన్స్యూమర్ అఫైర్స్ , ధరల పర్యవేక్షణ విభాగం విడుదల చేసిన నివేదిక ప్రకారం నిరుటి మే నెలతో పోల్చితే ఈ ఏడాది మే నెలలలో బియ్యం ధరలు సగటున 14.3 శాతం, గోధుమల ధరలు 6.4 శాతం పెరిగాయి. తృణధాన్యాల ధరలు ఏ మాత్రం తగ్గే అవకాశమే కనిపించటం లేదు. కూరగాయలు, నూనెల ధరలు రెండంకెల స్థాయిలో పెరిగిపోయాయి. మరోవైపు హోల్‌సేల్ ధరల సూచి కూడా పైపైకే పోతోంది. టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో 1.26 శాతానికి పెరిగింది. వాణిజ్య మంత్రిత్వశాఖ గణాంకాల ప్రకారం గత 13 నెలల్లో ఇదే అత్యధికం కావటం గమనార్హం.మరోవైపు దేశంలో రైతుల చేతిలో వున్న ఆహారోత్పత్తి వ్యవస్థలను కేంద్ర ప్రభుత్వం రైతు చట్టాల పేరుతో పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నం చేసింది. దేశవ్యాప్తంగా దీనిపై తీవ్రమైన ప్రతిఘటన ఎదురుకావటంతో ఆ చట్టాలను వెనక్కి తీసుకున్నారు. రైతు ఉత్పత్తులకు మద్దతు ధరలు కల్పించి తీరవలసిన పరిస్థితిని సృష్టించే ప్రత్యేక చట్టాన్ని తీసుకు వస్తామని ప్రధాని చేసిన వాగ్దానం నీటిమూటగానే మిగిలిపోయింది. మరోవైపు.. ద్రవ్యోల్బణాన్ని 2 నుంచి 6 శాతానికి మించకుండా చూస్తానని ఆర్‌బిఐ చెప్పుకొన్నా అదీ ఆచరణలోకి రాలేదు. 2023 ద్వితీయార్థంలో ప్రభుత్వం కొన్ని ఆహార సరకుల ఎగుమతులను నిలిపివేయటం ద్వారా ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయాలని చూసింది. ఈ క్రమంలో అదే ఏడాది జులై లో నాన్ బాస్మతి బియ్యం ఎగుమతిని నిషేధించింది. తద్వారా దేశంలో బియ్యం ధరలు తగ్గుతాయని ఆశించింది. కానీ, అలాంటిదేమీ జరగకపోగా, బియ్యం ధరలు మరింత పెరిగాయి. దేశీయంగా ఉన్న ఆహార ధాన్యాల సరఫరా వ్యవస్థను బలోపేతం చేయటపోవటం, నల్లబజారులో నిల్వలు పెరిగిపోవటం, కృత్రిమ కొరత సృష్టించే మాఫియాల ప్రభావమే దీనికి కారణమని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇలా.. ఆహార ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతే, ఆకలి, పోషకాహార లోపం వంటి సమస్యలు మరింత పెరుగుతాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశ ప్రజల జీవితాలను ప్రభావితం చేసే ఈ ఆందోళనకరమైన ఆర్థిక గణాంకాలేవీ ఈ ఎన్నికల సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో చోటు సంపాదించలేకపోవటం విచారకరం. జూన్ 4న పాత తీర్పు వస్తుందో లేక మార్పు గాలి వీస్తుందో పక్కనపెడితే, దేశ ఆర్థిక వ్యవస్థ పనితీరును మాత్రం ఇకనైనా సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది.

# ముదురుతున్న పోస్టల్ బ్యాలెట్ వివాదం

ప్రభాత సూర్యుడు : విజయవాడ, ఆంధ్రప్రదేశ్‌లో పోస్టల్ బ్యాలెట్ల వివాదం నానాటికి ముదురుతోంది. రాష్ట్రంలో తొలిసారిగా భారీ సంఖ్యలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరిగింది. ఎన్నికల సిబ్బందితో పాటు పోలింగ్ కేంద్రాలకు రాలేని వృద్ధులకు కూడా పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించడంతో బ్యాలెట్ ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఐదున్నర లక్షలకు పైగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు సమాచారం. ప్రతి పోస్టల్ బ్యాలెట్‌పై ఆర్వోలు సంతకం చేయాల్సి ఉండగా, కొందరు చేయలేదు. దీంతో ఆర్వో సంతకం లేకపోయినా, ఆర్వో సీల్ లేకపోయినా వాటిని కూడా లెక్కించాలని కోరుతూ ఎన్డీఏ నేతలు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. సానుకూలంగా స్పందించిన ఈసీ.. ఆర్వో సంతకం, సీల్ లేని వాటిని కూడా లెక్కించాలని ఆదేశాలిచ్చింది. పోస్టల్ బ్యాలెట్‌ను తిరస్కరించాల్సిన పరిస్థితి వస్తే లోపలి కవర్ తెరవకుండా తిరస్కరించాలని, అది కూడా ఫారం-13ఏలోని డిక్లరేషన్, ఫారం-13సీ లోని కవర్ బీ లోపల కనిపించని పక్షంలో తిరస్కరించవచ్చంటూ ఈసీ సూచించింది. అలాగే డిక్లరేషన్‌పై ఓటర్లు సక్రమంగా సంతకం చేయకపోయినా, లోపభూయిష్టంగా ఉన్నా తిరస్కరించవచ్చని తెలిపింది. అంతేతప్ప ఆర్వో సంతకానికి, బ్యాలెట్ చెల్లుబాటుకి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఈసీ నిర్ణయంపై అధికార వైసీపీ నేతలు తీవ్ర అభ్యంతరం చెబుతున్నారు. ఎన్డీఏ నేతల విజ్ఞప్తి తర్వాత ఈసీ నిబంధనలు మార్చడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుపై ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనా ఇచ్చిన ప్రత్యేక గైడ్ లైన్స్‌పై అభ్యంతరం తెలిపారు. గెజిటెడ్ అధికారం సంతకం పెట్టి స్టాంప్ వేయాలని గతంలో చెప్పారని, ఇప్పుడు కొత్తగా స్టాంప్ వేయకపోయినా సరే ఆమోదించాలని ఎలా చెబుతారని మాజీ మంత్రి పేర్ని నాని అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేనిది ఇక్కడే ఎందుకు తీసుకొచ్చారని ఆయన ప్రశ్నించారు. ఈసీ ఇచ్చిన ఆదేశాలు గొడవలకు దారి తీసే అవకాశం ఉందని, ఈ నిబంధనలపై పునరాలోచించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ఎన్నికల కమిషన్‌లో లేని సడలింపులతో కూడిన మార్గదర్శకాలు జారీ చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వైసీపీ నేతలు రాష్ట్ర ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. ఇక కౌంటింగ్ కేంద్రాల్లో అధికార ప్రతిపక్షాల మధ్య ఎన్ని యుద్ధాలు చూడాల్సి ఉంటుంది. అభ్యంతరాలతో ఓట్ల లెక్కింపు అంత సులువుగా, వేగంగా జరగదనే వాదన వినిపిస్తోంది.సాధారణంగా ఓట్ల లెక్కింపు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో ప్రారంభం అవుతుంది. పోస్టల్ బ్యాలెట్ పూర్తయిన తరువాత ఈవీఎం కంట్రోల్ యూనిట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుంది. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు, కంట్రోల్ యూనిట్ లెక్కింపునకు 30 నిమిషాల సమయం ఉంటుంది. పోస్టల్ బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లను వేర్వేరుగా లెక్కించినా ఫలితాలు లెక్కింపు వేగంగా చేపట్టడం అంత సులువు కాదు. అధికారుల లెక్కల ప్రకారం ఈవీఎంలు ఒక్కో రౌండు లెక్కించడానికి సగటున 25 నిమషాల సమయం పట్టవచ్చు. కొన్ని రౌండ్లు 25 నిమిషాలలోపే పూర్తయ్యే అవకాశం ఉంది. నియోజకవర్గం ఈవీఎంల లెక్కింపునకు 8 నుంచి 10 గంటల సమయం పడుతుంది.




మధ్యాహ్నం భోజన విరామం ఒక గంట సమయం తీసివేస్తే సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు కంట్రోల్ యూనిట్ల లెక్కింపు జరుగుతుంది. బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు మరో రెండు నుంచి మూడు గంటలు సమయం పడితే రాత్రి 11 గంటలకు కూడా లెక్కింపు పూర్తయ్యే అవకాశాలు లేవు. కొన్ని నియోజకవర్గాల్లో హోరాహోరీ పోటీ ఉండే అవకాశం ఉండడంతో వాటిలో చివరి రౌండు ముగిసే వరకు ఫలితం తేలని పరిస్థితి ఉంటుంది. కౌంటింగ్ ప్రక్రియ అంతా పూర్తి చేసి తుది ఫలితాలు రావడానికి అర్ధరాత్రి అయ్యే అవకాశం ఉంది. పోస్టల్ బ్యాలెట్లు చెల్లకపోతే ఆ బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ (కేఆర్సీ) అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఓట్లు చెల్లకపోవడం ఎన్నికల ప్రక్రియలో లోపంగా పరిగణించాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. గంటల తరబడి క్యూలైన్లో నిలబడి ఉద్యోగులు బాధ్యతగా ఓటు వేశారని, ఆ ఓటు చెల్లదంటే ఆ బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నించారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను సరళతరం చేయాల్సిన అవసరం ఉందని సూర్యనారాయణ డిమాండ్ చేశారు

# గులాబీకి లోకల్ గుబులు

ప్రభాత సూర్యుడు : నల్గొండ, లోక్ సభ ఎన్నికల ఫలితాలపై ఎంతో ధీమాగా ఉంది కాంగ్రెస్ సర్కార్. ఎలాగైనా డబుల్ డిజిట్ స్థానాలు సొంతం చేసుకుంటామని ఆత్మ విశ్వాసంతో ఉంది. అదే వేడిలో రాబోయే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహిస్తే మళ్లీ ఐదేళ్ల దాకా తమకు ఢోకా ఉండదని భావిస్తోంది. ఈ సంవత్సరం చివర్లో మున్సిపాలిటీ, సహకార సంఘాల ఎన్నికలు కూడా పూర్తి చేయాలనే యోచనలో ఉన్నట్లు సమాచారం. ముందుగా గ్రామ పంచాయతీ, జిల్లా పరిషత్ ఎన్నికలకు పక్కాగా ప్లాన్ జరుగుతోంది. అయితే, బీఆర్ఎస్‌కు మాత్రం కాలం కలిసి రావడం లేదు. నేతలు పైకి ధైర్యంగా ఉన్నా లోపల మాత్రం ఆందోళనలో ఉన్నారు. ఎందుకంటే అసెంబ్లీ ఎన్నికల్లో దెబ్బతిని, పార్లమెంట్ ఎన్నికలలో భారీ సంఖ్యలో ఇతర పార్టీలకు వలస వెళ్లిపోగా మిగిలినవారు తీవ్ర నైరాశ్యంతో ఉన్నారనే చర్చ ఉంది. ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు చాలా వరకు కాంగ్రెస్, బీజేపీలోకి వెళ్లిపోయారు. సరిగ్గా ఈ సమయంలో వస్తున్న పంచాయతీ ఎన్నికలకు ముందే మరింత మంది నేతలు జంప్ అయ్యే పనిలో నిమగ్నమైపోయినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అగ్ర నేతలకు కొత్త టెన్షన్ పట్టుకుంది. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత ఏం జరగనుందనే ఉత్కంఠ నెలకొంది.ఉమ్మడి నల్గొండ జిల్లాలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తప్ప మిగిలిన ఆరుగురు కీలక నేతలు కాంగ్రెస్‌లో చేరతారనే ప్రచారం జరుగుతోంది. లోక్ సభ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో చాలామంది

గంపగుత్తగా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటారనే టాక్ నడుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 నియోజక వర్గాల కు గానూ 11 స్థానాలు కైవసం చేసుకుం ది కాంగ్రెస్. రేపటి లోక్ సభ ఫలితాలలోనూ నల్గొండ, భువనగిరి ఎంపీ స్థానాలను దక్కించు కుంటామనే ధీమాలో ఉంది. అయితే, ఎంపీ ఎన్నికల సమయంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం జరిగింది. తాజాగా జిల్లాకు చెందిన మరో ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు, కో- ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు కాంగ్రెస్‌లో చేరేందుకు పార్టీ సీనియర్ లీడర్లతో రహస్య మంతనాలు జరుపుతున్నట్లు తెలిసింది .చేరికలపై ఉమ్మడి జిల్లాకు చెందిన కాంగ్రెస్ బడా నేత ఒకరు తెర వెనుక చక్రం తిప్పుతు న్నట్లు సమాచారం. హైకమాండ్‌తో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. జూన్ నుంచి స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనుం డటంతో బీఆర్ఎస్ పార్టీని మరింత వీక్ చేసి కాంగ్రెస్ బలాన్ని పెంచే ప్రయత్నాలు సాగు తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ క్రమంలోనే చేరికలపై వేగం పెంచినట్లు వార్తలు వస్తున్నాయి.

# 150 దేశాలకు కొత్త వంగడాలు

ప్రభాత సూర్యుడు : మెదక్, ఆధునిక సాగు విధానాలతో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఇక్రిసాట్ కృషి చేస్తున్న ది. శాస్త్రీయ విధానాలు, కొత్త వంగడాల ఆవిష్కరణలతోపాటు, జన్యు బ్యాంక్ సాయంతో అంతరించి పోతున్న ఆహార పంటలను సంరక్షిస్తూ రైతులకు అందిస్తు న్నది.శాస్త్రీయ పద్ధతుల ద్వారా సాగు, పంటల నిర్వహణతో రైతుల ఆదాయం, ఆహార పంటల దిగుబడి, పర్యావరణంలో కార్బన్ ఎమిషన్ తగ్గించేందుకు అవసరమైన పరిశోధనలను కొనసాగిస్తున్నే.. జెనీ బ్యాంక్ ద్వారా పరిశోధన సేవలను ఖండాంతరాలకు ఇక్రిసాట్ విస్తరిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 150 దేశాలకు ఇక్రిసాట్ పరిశోధన ఫలాలను అందిస్తుండగా.. ఇప్పటివరకు 1.65 మిలియన్ల సీడ్ శాంపిళ్లను పలు ప్రాంతాలకు చేర్చింది.ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయరంగం ఎదుర్కొంటున్న ఎన్నో సవాళ్లకు ఇక్రిసాట్ పరిష్కారం చూపే క్రమంలో భాగంగా జెనీ బ్యాంక్ ద్వారా అంతరించిపోతున్న ఆహార పంటలను సంరక్షిస్తున్నది. ప్రధానంగా కందులు, బఠాణీ, వేరుశనగతో పాటు 8 రకాల చిరుధాన్యాల జన్యులను సంరక్షిస్తూ.. వినూత్న వంగడాలను ప్రపంచదేశాలకు అందిస్తున్నది. కరువు, నీటి లవణీయత, అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునే వంగడాలను అభివృద్ధి పరుస్తూ.. వాతావరణ మార్పులకు ధీటుగా అధిక దిగుబడి సాధించేలా కృషి చేస్తున్నది. ఈ క్రమంలో ఇప్పటివరకు 150 దేశాలకు 1.65 మిలియన్ల విత్తన శాంపిళ్లను అందించింది.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR(V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215